## క్లుప్తంగా

### ఉత్సాహంగా ఇంటింటి ప్రచారం


రుస్తుంబాదలో మహిళకు సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న శ్రీకృష్ణంరాజు

నరసాపురం రూరల్: నరసాపురం ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మరోమారు గెలిపించాలని కోరుతూ సోమవారం మండలంలోని రుస్తుంబాద గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రసాదరాజు తనయుడు ముదునూరి శ్రీకృష్ణంరాజు ఓట్లు అభ్యర్థించారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించడానికి ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటెయ్యాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మైలాబత్తుల సోని, యడ్లపల్లి హర్ష, డొక్కుమళ్ల హేస్లీ తదితరులు పాల్గొన్నారు.

**నరసాపురంలో..**

నరసాపురం: అభివృద్ధి, సంక్షేమ పెద్ద ఎత్తున కొనసాగాలంటే రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి వైఎస్సార్‌సీపీ తరఫున బరిలో నిలిచిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు సతీమణి శారదావాణి కోరారు. భర్త గెలుపు కోరుతూ శారదావాణి సోమవారం పట్టణంలోని 31వార్డు చినమామిడిపల్లిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆమె వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, బళ్ల తాతాజీ తదితరులు ఉన్నారు.

### అన్ని రంగాల్లో దళితులు, బహుజనులు రాణించాలి


అంబేడ్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి)

పాలకొల్లు అర్బన్: అంబేడ్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలను సద్వినియోగం చేసుకుని దళిత, బహుజనులు విద్య, ఉద్యోగ రంగాల్లో రాణించాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. పాలకొల్లులో అంబేడ్కర్ సేన ఆధ్వర్యంలో సోమవారం అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలు జాతర మహోత్సవంలా నిర్వహించారు. ముందుగా శంభునిపేట వద్ద అంబేడ్కర్ విగ్రహానికి గుడాల గోపి, టీటీడీ బోర్డు సభ్యులు మేకా శేషుబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డీజె సౌండ్ సిస్టమ్, తపెటగుళ్లు, కేరళ డప్పు వాయిద్యాలతో పట్టణంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం లాకుపేట వద్ద బాణసంచాకాల్చి, భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనందప్రకాష్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, ముచ్చర్ల శ్రీరామ్, మాలమహనాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు, మండల పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత చిట్టూరి ఏడుకొండలు, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, దళిత సేన అధ్యక్షుడు మానుకొండ శ్రీనుబాబు, కోట రత్నంరాజు, ఉచ్చుల స్టాలిన్, బళ్ల రాజశేఖర్ పాల్గొన్నారు.

### నామినేషన్ల దాఖలులో జాగ్రత్తలు తీసుకోవాలి


ఆచంటలో అవగాహన కల్పిస్తున్న రిటర్నింగ్ అధికారి స్వామి నాయుడు

పెనుగొండ: ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ల దాఖలులో జాగ్రత్తలు పాటించాలని ఆచంట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టరు వి.స్వామి నాయుడు తెలిపారు. ఆచంటలో సోమవారం నిర్వహించిన నాలుగో స్టాండింగ్ కమిటీ పొలిటికల్ పార్టీలతో నిర్వహించిన సమావేశంలో నామినేషన్ల దాఖలుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. సెలవు దినాల్లో తప్ప ఏప్రిల్ 18 నుంచి 25 వరకూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ నామినేషన్లు స్వీకరిస్తామని స్పష్టం చేశారు. ఒక్కొక్క అభ్యర్థి నాలుగు నామినేషన్లు వేసుకోవచ్చని వివరించారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

### నేడు పాలకొల్లులో రంగస్థల దినోత్సవం నిర్వహణ

పాలకొల్లు అర్బన్: నటీనట సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు లయన్స్ కమ్యూనిటీ హాలులో తెలుగు రంగస్థల దినోత్సవాలను నిర్వహిస్తున్నట్లు సమాఖ్య కార్యనిర్వాహక అధ్యక్షుడు తాళాబత్తుల వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా రంగస్థల కళాకారులు యర్రంశెట్టి వెంకటరత్నం, వీరా వెంకట నరసింహారావులను సత్కరించనున్నట్లు పేర్కొన్నారు. రంగస్థల కళాకారులు హాజరుకావాలని ఆయన కోరారు.

# రాష్ట్రాభివృద్ధి జగన్‌కే సాధ్యం

**చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు**

మొగల్తూరు: రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా రావాలని, జగన్‌కే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నరసాపురం అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు సూచించారు. సోమవారం మండలంలోని పేరుపాలెం సౌత్ పంచాయతీలోని మొల్లపర్రు ప్రాంతంలో నిర్వహించిన ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి మరోసారి వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అమలవుతాయన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందుతున్నాయంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మెహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలే కారణమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న అధికారంలోకి వచ్చిన తరువాత 2020లో బీచ్ ఫెస్టివల్ నిర్వహించి రాష్ట్రంలోనే పేరు తీసుకువచ్చామన్నారు. కేపీపాలెం, పేరుపాలెం బీచ్‌లకు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి బీచ్‌లుగా నామకరణం


మొగల్తూరు: పేరుపాలెం సౌత్ మోళ్లపర్రులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న చీఫ్ విప్ ప్రసాదరాజు


పేరుపాలెం సౌత్‌లో ఓ మహిళకు కరపత్రం అందిస్తున్న చీఫ్ విప్ ప్రసాదరాజు

చేసే మహాభాగ్యం కలగడం తన అదృష్టమన్నారు. బీచ్‌లకు వచ్చే రోడ్డులను కలుపుతూ కోట్లాది రూపాయలతో నూతనంగా రహదారులను నిర్మించామన్నారు. రాబోయే ఎన్నికల్లో మీ అందరికి మరిన్ని సంక్షేమ పథకాలు అందాలంటే మీ రెండు ఓట్లలో ఒక ఓటు అసెంబ్లీ అభ్యర్థిగా తనకు, మరో ఓటును పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ పెండ్ర వీరన్న, సర్పంచ్ తిరుమాని విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు లింగం ఏసుబాబు, డీవీవీ సత్యనారాయణ, వైస్ ఎంపీపీలు కై లా సుబ్బారావు, జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, నాయకులు కర్రి ఏసుబాబు, ఓసూరి విజ్జిబాబు, కటికల సూర్యారావు, బర్రి శంకరం, బందన పూర్ణచంద్రరావు, కంచర్ల బాబులు, కొల్లాబత్తుల రవికుమార్,వల్లభుని శేఖర్, ఉంగరాల పాణి, కోడెల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలు

పోడూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించామని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మండలంలోని కవిటం గ్రామంలో సోమవారం ఆయన ఎన్నికల శంఖారావ పాదయాత్ర నిర్వహించారు. పార్టీ నాయకులతో కలసి ఇంటింటికీ తిరిగి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. వృద్ధులను, మహిళలను, యువత, చిన్నారులను ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు ఆప్యాయంగా పలుకరించారు. ఐదేళ్ల జగనన్న పాలనలో రాష్ట్రంలో పార్టీలు, వర్గాలు, కులమతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. ఆచంట నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాల్లో ప్రధాన సమస్యలను చాలావరకు పరిష్కరించామన్నారు. త్వరలో జరిగే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో రెండు ఓట్లను సీలింగ్ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి తనను మరోసారి ఆచంట ఎమ్మెల్యేగా, గూడూరి ఉమాబాలను నరసాపురం ఎంపీగా గెలిపించాలని ప్రజలను కోరారు. 2014 ఎన్నికల్లో కూటమితో వచ్చిన చంద్రబాబు ఆనాడు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ మర్చిపోయాడన్నారు. తాను అధికారంలోకి వస్తే రుణమాఫీ చేస్తాననీ, బ్యాంకుల్లో రుణాలను చెల్లించవద్దని డ్వాక్రా మహిళకు, రైతులకు హామీ ఇచ్చిన చంద్రబాబు అధికారంలోని నిలువునా మోసం చేశాడన్నారు. చంద్రబాబు మోసపూరిత హామీని నమ్మిన రైతులు, డ్వాక్రా మహిళలకు చాలా మంది బ్యాంకుల్లో రుణాలు చెల్లించకుండా డిఫాల్టర్లుగా మారి అనేక అవస్థలు పడ్డారని ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు గుర్తు చేశారు. ఇంటింటా సంక్షేమ సిరులు అందాలంటే సీఎం జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని అవ్వాతాతలకు, మహిళలకు, రైతులకు, యువతకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, గామసర్పంచ్ చుట్టుగుల్ల పూర్ణిమ, సొసైటీ చైర్మన్ కర్రి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ కుక్కల సూరిబాబు, మండల కన్వీనర్ పిల్లి నాగన్న, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పడాల వెంకట సత్యనారాయణరెడ్డి, సత్తి మురళీకృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ పోతంశెట్టి సూర్యనారాయణరెడ్డి, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబళ్ల భాస్కరరావు పాల్గొన్నారు.


కవిటంలో మహిళలకు అభివాదం చేస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు


కవిటంలో వృద్ధురాలికి నమస్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు

### సీఎం జగన్‌పై దాడి అప్రజాస్వామికం


విలేకరులతో మాట్లాడుతున్న మేకా శేషుబాబు

పాలకొల్లు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లతో దాడి చేయడం అప్రజాస్వామికమని తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు మేకా శేషుబాబు ధ్వజమెత్తారు. మండలంలోని పూలపల్లిలో ఆయన స్వగృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయవాడ సిద్ధం బస్సు యాత్రలో ఆయనపై ఈ దాడి చేయడం వెనుక ప్రతిపక్షాలు కుట్ర ఉందని శేషుబాబు స్పష్టం చేశారు. సీఎం జగన్‌కి రోజురోజుకి పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ మండల గౌరవాధ్యక్షుడు ఎం మైఖేల్‌రాజు, పార్టీ సీనియర్ నాయకులు గుమ్మాపు సూర్యవరప్రసాద్, వైసీపీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు నున్నబోయిన వెంకటేశ్వరరావు, అంగర రమేష్, కేతా వెంకన్న, దేవరపల్లి సత్తిబాబు పాల్గొన్నారు.

### అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

నరసాపురం: అగ్నిప్రమాదాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని నరసాపురం అగ్నిమాపకశాఖ అధికారి కె.భాస్కరరామ్ సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలో అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. పట్టణంలోని హోటల్స్, షాపులు ఇతర దుకాణ సముదాయాల్లో కరపత్రాలు పంచారు.

### ఘనంగా పోలేరమ్మ విగ్రహ పునఃప్రతిష్ఠా మహోత్సవం

పెనుమంట్ర: మండలంలోని మార్టేరు గ్రామదేవత శ్రీపోలేరమ్మ విగ్రహ పునః ప్రతిష్ఠా మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించచరు. గ్రామానికి చెందిన ప్రముఖ దాత కోనాల శ్రీనివాసరెడ్డి, శ్రీదేవి దంపతులు ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ పి సత్యనారాయణశాస్త్రి బ్రహ్మత్వంలో శ్రీనివాసుల విజయగోపాలాచార్యుల పర్యవేక్షణలో ప్రతిష్ఠా మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అమెరికాకు చెందిన తేతలి గోపాలరెడ్డి, లలిత దంపతుల ప్రధాన విరాళంతో అమ్మవారి ఆలయాన్ని గ్రామానికి చెందిన కోనాలవారి కుటుంబికులు పునర్నిర్మించారు.

# పేదింటికి వరాలుగా నవరత్నాలు



23వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

పాలకొల్లు అర్బన్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన నవరత్నాల పథకాలు పేదింటికి వరాలయ్యాయని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) స్పష్టం చేశారు. పాలకొలు పట్టణంలోని 23వ వార్డులో సోమవారం రాత్రి గుడాల గోపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అవ్వా పింఛన్ వస్తుందా? వలంటీర్లు జూన్ నెల నుంచి ఇంటివద్దకు వచ్చి అందజేస్తారని అవ్వా, తాతలకు ధైర్యం చెప్పి ఓట్లు అభ్యర్థించారు. దేశంలో ఏ రాష్ట్రంలోను అమలు చేయని విధంగా వలంటీరు, గ్రామ సచివాలయ వ్యవస్థల ద్వారా రూపాయి కూడా అవినీతి లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. మరలా సీఎం జగన్‌ని ఆశీర్వదించాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం గుడాల గోపి విలేకరులతో మాట్లాడుతూ పాలకొల్లు పట్టణాన్ని సుందరంగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రధానంగా డ్రెయినేజీ సమస్య పట్టణాన్ని పీడిస్తోందన్నారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రణాళిక సిద్ధం చేశానని గుడాల గోపి వివరించారు.

**ఎమ్మెల్యే నిమ్మల మాటలు నమ్మవద్దు**

గత పదేళ్ల నుంచి పాలకొల్లు నియోజకవర్గాన్ని పాలిస్తున్న ఎమ్మెల్యే నిమ్మల మాటలు నమ్మవద్దని గుడాల గోపి కోరారు. గత ఐదేళ్ల నుంచి పాలకొల్లు అభివృద్ధికి అడ్డంకిగా మారిన నిమ్మల రామానాయుడిని ఇంటికి సాగనంపాలని కోరారు. నియోజకవర్గంలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా సేవ చేస్తానని, తనకు ఒక అవకాశం ఇవ్వాలని గోపి కోరారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, వార్డు ఇన్‌చార్జ్ శిడగం కిరణ్, ఆలయాల చైర్మన్‌లు కావలి శ్రీనివాసరావు, కోరాడ శ్రీనివాస్, మహిళా విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి కర్రా జయసరిత, నూర్‌బాషా సంఘం జిల్లా అధ్యక్షురాలు షేక్ ఛాంద్‌బీబీ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

నరసాపురం రూరల్: వేసవిని దృష్టిలో పెట్టుకుని పూర్తి స్థాయిలో చెరువులు నింపుకోవాలని ఎంపీడీఓ ఎం.వెంకటరమణారావు అన్నారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ మైలాబత్తుల సోనీ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మండలంలోని గ్రామాల్లో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామాల్లో గతంలో జల్‌జీవన్ మిషన్ ద్వారా చేపట్టిన పనుల్లో పైప్‌లైన్ వర్కులు పూర్తి అయినప్పటికీ కుళాయిలు ఏర్పాటు చేసి నీళ్లు అందించడంలో జాప్యం జరుగుతుందని ఆరోపించారు. దీనిపై ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ లోకేష్ మాట్లాడుతూ నరసాపురం మండలంలో గొంది, వేములదీవి వెస్ట్, సీతారాంపురం నార్త్, రుస్తుంబాద తదితర గ్రామాల్లో జల్‌జీవన్ మిషన్ ద్వారా చేపట్టిన పనులు పూర్తయ్యాయన్నారు. చిట్టవరం గ్రామంలో కూడా మరో రెండు రోజుల్లో పనులు పూర్తి చేస్తామన్నారు. అలాగే లక్ష్మణేశ్వరం, రుస్తుంబాద, తూర్పుతాళ్లు తదితర తాగునీటి ప్రాజెక్టుల చెరువుల్లో ఇప్పటికే 95 శాతం వరకూ నింపడం పూర్తయిందన్నారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, ఎంపీపీ మైలాబత్తుల సోనీ తదితరులు మాట్లాడుతూ గ్రామాల్లోని అన్నిరకాల తాగునీటి చెరువులు పూర్తి స్థాయిలో నింపుకోవాలని సూచించారు. ఎంపీడీవో మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం ఓహెచ్‌ఎస్ఆర్ ట్యాంకులను శుభ్రం చేయడంతో పాటు శుభ్రం చేసిన తేదీని కూడా అక్కడ రాయాలని సూచించారు. సమావేశంలో ఎంపీటీసీలు ఉంగరాల రమేష్‌నాయుడు, కడలి లక్ష్మీదుర్గ, కోలపర్తి రామకృష్ణ, నక్కా లక్ష్మీనారాయణ, చిన్నం వెంకట్రావు, సర్పంచ్‌లు తాడి లక్ష్మణరావు, గోట్టుముక్కల సుజాత, చిమ్మిలి నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మండలపరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ ఎం.వెంకటరమణారావు

## మేడపాడులో వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశం

యలమంచిలి: ఈ రాష్ట్రంలో ప్రతి ఓటరునూ ధైర్యంగా ఓటడిగే హక్కు వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు మాత్రమే ఉందని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గుణ్ణం నాగబాబు అన్నారు. మేడపాడు గ్రామంలో సొసైటీ అధ్యక్షుడు గుర్రాల వెంకట్రావు ఇంటి వద్ద సోమవారం జరిగిన వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదేళ్లలో జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి పాలకొల్లు ఎమ్మెల్యేగా గుడా శ్రీహరి గోపాలరావు (గోపి), నరసాపురం ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించుకుందామని నాగబాబు చెప్పారు. ప్రతి కార్యకర్తా ఈ నెల రోజులు పార్టీ కోసం ఇష్టంగా పనిచేస్తే వచ్చే ఐదేళ్లు కార్యకర్తలకు మంచి పేరు తీసుకువచ్చే బాధ్యత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తీసుకుంటారన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాత్తూరి బుచ్చిరాజు మాట్లాడుతూ జగనన్న పథకాలు అందుకున్న వారంతా మన పార్టీకి ఓటేయడానికి ఆసక్తిగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు, నియోజకవర్గ కన్వీనర్ ఉచ్చుల స్టాలిన్, సర్పంచ్‌ల ఛాంబర్ మండల అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు, వైస్ ఎంపీపీ కొప్పాడి శ్రీనుబాబు, స్థానిక ఎంపీటీసీ దేగల సూర్యప్రభ వెంకటేశ్వరరావు గంధం సత్యకీర్తి, వినుకొండ రవి, గుబ్బల వేణు, బోనం బులివెంకన్న, రావూరి వెంకట కోటి మురళీకృష్ణ, చల్లా విశ్వేశ్వరరావు, చివటపు నాగేశ్వరరావు, చిలుకూరి సుబ్బారావు చౌదరి, పాలంకి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గుణ్ణం నాగబాబు



## వైద్యం పల్లెల్లోనే..

- హెల్త్ క్లినిక్‌ల ద్వారా గ్రామాల్లోనే వైద్యం
- శరవేగంగా నిర్మాణాలు

వైద్యం కోసం పేదలెవరూ అప్పులపాలు కాకూడదనేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష. అందుకు అనుగుణంగా వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారు. గతంలో పట్టణ ప్రాంతాలకే పరిమితమైన వైద్య సేవలు ఇప్పుడు సచివాలయాల వారీగా గ్రామాల్లోనే అందుతున్నాయి. ముఖ్యంగా గ్రామాల్లో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా సగటు పేదవాడు ఏ చింతా లేకుండా వైద్యాన్ని పొందుతున్నాడు. మొగల్తూరు మండలంలోని 17 గ్రామాలకు సంబంధించి 18 వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేశారు. ఒక్కో భవనం రూ.17.50 లక్షల వ్యయంతో సుమారు రూ 3.74 కోట్లతో 18 కేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే ప్రతి ఆరోగ్య కేంద్రంలో 14 రకాల పరీక్షలు నిర్వహిచడంతో పాటు అవసరమైన వారికి 67 రకాల మందులు అందుబాటులో ఉంటున్నాయి. వైద్యులు కూడా తమ పరిధిలోని హెల్త్ క్లినిక్‌లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. - మొగల్తూరు


అధునాతనంగా నిర్మించిన మొగల్తూరు ప్రభుత్వాస్పత్రి


కొత్తోటలోని వెల్‌నెస్ సెంటర్


మొగల్తూరు 3వ సచివాయ పరిధిలోని హెల్త్ క్లినిక్


మొగల్తూరు 2వ సచివాలయ పరిధిలోని హెల్త్ సెంటర్